14న కలెక్టరేట్ల ముందు

ధర్నా జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర నాయకులు దేగా ప్రభాకర్, తాటిపాక మధు

విశాలాంధ్ర - అమలాపురం : మిచౌంగ్ తుఫాన్ ప్రభావానికి గురైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 14న రాష్ట్రంలో అన్ని కలెక్టరేట్ల వద్ద సిపిఐ, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని 9వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడ దాసరి భవన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేగా ప్రభాకర్ తెలిపారు. శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఐ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం దేవా రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన అమలాపురం ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ఈ సమావేశానికి దేగా ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్‌లో నష్టపో యిన రైతులకు నష్టపరిహారం ఎకరాకు 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేసారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మోకాలు పైన నీటిలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నానుతూ పూర్తిగా నష్టం వాటిల్లిందని తెలిపారు. రైతుల పక్షాన పోరాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు 2024 జనవరి 7,8,9 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలో జరుగనున్నాయని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ తుఫాన్ ముందు కోతలు నూర్పుల్లో ఉన్న రైతులకు అధికారులు కనీసం సంచులు కూడా అందించలేదన్నారు. సాగు క్షేత్రంలో అత్యధికులు కౌలు రైతులని ముఖ్యమంత్రి జనవరి పండుగ సమయానికి రైతులు అందరికీ ఇన్పుట్ సబ్సిడీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈ నెల 14న అన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద చేపట్టే ధర్నా జయప్రదం చేయాలని సత్తి బాబు తెలిపారు.

60 రోజులపాటు ప్రజా చైతన్య పోరాటం

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 60 రోజుల పాటు ప్రజా చైతన్య పోరాటాన్ని నిర్వహిస్తున్నట్లు కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తా శశిధర్ అన్నారు. కాకినాడ నగరంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పర్యటించి 67 ఏళ్లు అయిన సందర్భంగా ఆయన సమాధి ఉన్న ముంబైలోని చైత్ర భూమి వద్ద సముద్రంలో సేకరించిన మట్టిని కలిపామని చెప్పారు. ముత్తా శశిధర్ కాకినాడలోని జనసేన కార్యాలయంలో శనివారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతాల్లో 40 రోజుల పాటు జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సమాధి ఉన్న ప్రదేశాలకు వెళ్లి అక్కడ మట్టిని సేకరించి ముంబైలోని అంబేద్కర్ సమాధి ఉన్న చైత్ర భూమి దగ్గర కలపడం పట్ల జనసేన తమ విధేయతను మరోసారి ప్రదర్శించిందన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన అధికారంలోకి తీసుకు వచ్చేందుకు విశేష కృషి చేయాలని కార్యకర్తలకు శశిధర్ పిలుపునిచ్చారు. అనంతరం ప్రజా చైతన్య పోరాటం గోడపత్రికలను ఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో జనసేన కాకినాడ సిటీ ఉపాధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, చోడిపల్లి సత్యవతి, బండి సుజాత, సబ్బే దీప్తి, మిరియాల హైమావతి, వాడ్రేవు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఆర్టీసి డీఎం

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట ఆర్టీసి కాంప్లెక్స్‌ను ఏలేశ్వరం డిపో మేనేజర్ జివిఎస్ నారాయణ పరిశీలించారు. ప్రయాణికుల సౌకర్యాలను పట్టించుకోని ఆర్టీసి అనే శీర్షికతో శుక్రవారం విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురించిన వార్తకు ఆర్టీసి డీఎం స్పందించారు. కాంప్లెక్స్ పరిసరాలను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంప్లెక్స్ అవరణంలో మరికొన్ని దుకాణాలు వస్తున్నాయని వాటి నిర్మాణంతో పాటు నీరు పోయే మార్గం ఏర్పాటు చేస్తామన్నారు.

పశువుల ఆరోగ్యానికి సంరక్షణ కార్డులు

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో పాటు, పశువులకు ఆరోగ్య సంరక్షణ కార్డులను అందిస్తున్నది. పశువులు, మేకలు, గొర్రెలు ఉన్న రైతులకు ఈ కార్డులను అందించి వాటి సంరక్షణను ఆ కార్డులో రికార్డు చేస్తారు. ఆ కార్డుల పంపిణీ ప్రక్రియ జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో కొనసాగుతుంది. శనివారం పశు సంవర్ధక శాఖ ఏడి సత్యనారాయణ పశు రైతులకు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు ఉన్న ప్రతి రైతుకు ఈ కార్డు ఇవ్వనున్నట్టు తెలిపారు. ప్రతి 20 మేకలు, గొర్రెలకు ఒక కార్డు ఇవ్వనున్నామన్నారు. పశువులకు ఇచ్చే మందుల, వ్యాక్సిన్లు తదితర వివరాలు కార్డులో రికార్డు చేయడం జరుగుతుందన్నారు.

డాక్టర్ రాము సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - మండపేట : ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ రాము సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రశంసించారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ రాము ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ సాయి ఆర్థో ట్రామాకేర్ హాస్పిటల్ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలో శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా విచ్చేసి వైఎస్సార్సీపీ నేత రెడ్డి రాజబాబుతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీ అభయ బ్లడ్ సెంటర్ బృందం రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ డాక్టర్ రాము ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉచిత రక్తదాన శిబిరాల ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడు తున్నాయన్నారు. ఆపద సమయాల్లో స్వచ్ఛంద రక్తదాతలు ఇచ్చే ఈ రక్తం వల్ల ప్రమాదబాధితులకు, గర్భిణీలకు, ఆపరేషన్ సమయాల్లో రోగులకు సకాలంలో రక్తం అంది వారి ప్రాణ రక్షణకు దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, 28వ కౌన్సిలర్ మొండి భవాని, సొసైటీ అధ్యక్షుడు పెంకే గంగాధర్, వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ సీతిని సూరిబాబు, సాధనాల శివ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగానికి మారుపేరు సోనియాగాంధీ

విశాలాంధ్ర-కొవ్వూరు : త్యాగానికి మారు పేరు, నిగర్వి, ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీఅని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ్ కుమారి అన్నారు. సోనియాగాంధీ 78వ జన్మదినోత్సవాన్ని శనివారం కొవ్వూరులో నిర్వహించారు ఈ సందర్భంగా కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిన సుబ్బారావు కొవ్వూరు మండల అధ్యక్షులు గుమ్మపు జాన్, కొణిదల శ్రీనివాస్, పిసిసి సభ్యులు సాయిబాబా సిహెచ్ కృష్ణ చైతన్య చాగల్లు మండల అధ్యక్షులు బోసిగే రాంబాబు, ఎం. సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాలకుర్తి ప్రభాకర్‌రావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నేడు నేషనల్ కరాటే పోటీలు

ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లోని డిఎన్ఆర్ ఫంక్షన్ హాలులో ఈ నెల 10వ తేదీ ఆదివారం 2వ నేషనల్ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర జిల్లా చైర్మన్ చిత్తులూరి వీర్రాజు (రాజా), విక్టరీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఎపి స్టెట్ చీఫ్ డి. శంకర్ రావులు చెప్పారు. టోర్నమెంట్‌కు సంబంధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం సామర్లకోట పట్టణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర సహకారంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో సుమారుగా 10 రాష్ట్రాల నుంచి 9 వందల మంది క్రీడాకారులు, కరాటే కోచ్‌లు విచ్చేసి పాల్గొంటు న్నట్లు చెప్పారు. ఈ క్రీడలను లయన్స్ జిల్లా గవర్నర్ వెల్లూరు సూర్యనారాయణ, జిల్లా మొదటి వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్, రెండవ జిల్లా వైస్ గవర్నర్ వి. కోటేశ్వరరావు, క్లబ్ రీజియన్ చైర్మన్ చిత్తులూరి శ్రీదేవి, పాస్ట్ గవర్నర్ బాదం బాలకృష్ణ, కరాటే ఇండియన్ స్టెల్ చీఫ్ ఆర్ మల్లిఖార్జున్ గౌడ్, ఎపి స్టేట్ మున్సిపల్ కౌన్సిలర్ ఛాంబర్ మాజీ చైర్మన్ డా గౌరకపూడి చిన్నయ్య దొర తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి పాల్గొంటున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రముఖులు, ఉత్సాహ వంతులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా ఓవరాల్ చాంపియన్ షిప్ ట్రోఫీని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ రీజియన్ చైర్ పర్సన్ చిత్తులూరి శ్రీదేవి, కరాటే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ఎన్ మూర్తి, ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు బి రామారావు, ఎం లోవారాజు, బి సత్య నారాయణ, టివి రమణ, సీనియర్ కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు.

సిఎస్ దృష్టికి రైతుల సమస్యలు

-రైతులను పూర్తిగా ఆదుకుంటాం : సిఎస్ జవహర్ రెడ్డి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలంలోని మిచెంగ్ తుఫాన్ కారణంగా అకాల వర్షాల వల్ల కొత్తపేట నియోజకవర్గ రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను రైతుల పక్షంగా స్థానిక శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి స్వయంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కల్లాలలో ధాన్యం ఆరబోసుకుంటున్న లొల్ల, మెర్లపాలెం రైతుల వద్దకు ఆయనను తీసుకొని వెళ్ళి డిసెంబరు 5వ తేదీ రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను, పంట నష్టం జరిగిన విధానాన్ని, పంట కాలువల ఆధునీకరణలో భాగంగా చేపట్టవలసిన పనులను, పంట నష్టం నమోదు తదితర అంశాలను రైతుల పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్ళారు. పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం తది తర విషయాలలో చేపట్టిన తక్షణ చర్యల విషయమై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా ఎంత మేలు చేశారో రైతులకు తెలుసని, గతంలో రైతులకు నష్టం వస్తే పరిహారం ఎప్పటికో పడేదని, ఇప్పుడు ఆ పరిస్థితిని సమూలంగా మార్చివేసి అదే పంట కాలంలో పరిహారం నేరుగా రైతుల ఖాతాలలో జమ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, ఎంపీడీఓలు నాతి బుజ్జి, డి. అనిల్ కుమార్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ఉపాధి హామీ వేతనదారులు, నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల్ని ఆదుకోవడంలో జగన్ విఫలం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రకృతి విపత్తులను అంచనా వేయడంలో, సకాలంలో స్పందించడంలో రైతులను,ప్రజల్ని ఆదుకోవ డంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్, అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమయ్యారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. మిచౌంగ్ తుపాను బారిన పడ్డ బాధితులను పరామర్శించేందుకు మండలంలోని మల్లంపూడి గ్రామంలో జగన్ కాలనీలను తెలుగుదేశం పార్టీ శ్రేణులను కలిసి శనివారం పరిశీలించారు. దీనిలో భాగంగా కాలనీలో మోకాలు లోతు వర్షపు నీరు చేరడంతో ప్రభుత్వ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిలో జగన్ తన నివాసాన్ని రాజప్రాసాదంలా కట్టుకుని, పేదలకు మాత్రం నీట మునిగిపోయే భూములు ఇస్తారా అని ప్రశ్నించారు. అనంతరం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,మాజీ జెడ్పీటీసీ సభ్యులు కొల్లం రత్నం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గ్రంథాలయాలు అవసరం

విశాలాంధ్ర - మామిడి కుదురు : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గ్రంథాలయాలు దిశా నిర్దేశం చేస్తాయని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు. దాతలు ఏర్పాటు చేసిన కీర్తిశేషులు ఉండ్రు సూర్యనారాయణ గ్రంథా లయ భవనాన్ని శనివారం చీఫ్ సెక్రటరీ జోహార్ రెడ్డి ప్రారంభించారు. విద్యా ర్థుల భవిష్యత్తుకు ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా కలెక్టర్ జెసి చేకూరి అజయ్, డిపిఓ కృష్ణకుమారి, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, సర్పంచ్ తెలగా రెడ్డి సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో రోగుల ఒపి భవనం ప్రారంభం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని కాట్రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన రోగుల ఓపి భవనాన్ని శనివారం నెక్కంటి సీ ఫుడ్స్అడ్మిన్ మేనేజర్ ఉండవల్లి గోపీచంద్ ప్రారంభించారు. పెద్దాపురం మండలం తిమ్మా పురం నెక్కంటి సీ ఫుడ్స్ వారు 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో వైద్యులచే రోగులకు పరీక్షలు నిర్వహించేందుకు భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలువురు మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన ఈ భవనం నిర్మించినందుకు కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. డిఎం అండ్ హెచ్ఓ నరసింహ నాయక్ మాట్లాడుతూ డబ్బులు అందరికీ ఉంటాయని సమాజ సేవ చేయాలని కొందరికే ఉంటుందన్నారు. దానిలో నెక్కంటి సీ ఫుడ్స్ సేవలు మరువలేనివన్నారు. అనంతరం గోపీచంద్, నరసింహ నాయక్, నెక్కంటి సాయి రమేష్‌లతో పాటు వైద్యులు రాజశేఖర్, పాపయ్య శాస్త్రిలను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా సుగుణ రావు, మునిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య, కంటే బుల్లిబ్బులు, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేత

విశాలాంధ్ర - చాగల్లు : మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న 100 మంది విద్యార్థులకు శనివారం

డాక్టర్ చిన బాబు, ఆయన సతీమణి డాక్టర్ ప్రమీల చేతుల మీదుగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సంబంధించిన టీ షర్ట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం హై స్కూల్ హెచ్ఎం పి. వీర్రాజు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పిడిలు జె. విజయలక్ష్మి, సుధాకర్, పి ఈ టి ప్రేమ చంద్ పాల్గొన్నారు.

కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో రైళ్లు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : కరోనా సమయంలో లాక్ డౌన్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత కోరారు. శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న నిర్మలా సీతారామన్‌ను విజయవాడలో కలిసి ఈ మేరకు ఆయా రైళ్ల వివరాలను ప్రత్యేక లేఖ ద్వారా ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో రెగ్యులర్‌గా నిలుపుదల చేయవలసిన రైళ్లను నిలుపుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు, తిరుపతి వెళ్లే ప్రయాణికులు రైళ్లు నిలుపుదల చేయకపోవ డంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యయ ప్రయాసలకు గురై రాజమహేంద్రవరం వెళ్లి రైళ్లు ఎక్కవలసి వస్తుందన్నారు. ప్రజలశేయస్సు దృష్ట్యా కొవ్వూరు స్టేషన్‌లో కొవిడ్ కారణంగా రద్దుచేసిన రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. సదరు విజ్ఞప్తిని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కొవ్వూరు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను తొలగించాలని నిర్మలా సీతారామన్ ను హెూంమంత్రి తానేటి వనిత కోరారు. కొవ్వూరులో పునరుద్దరించాల్సిన రైళ్ల జాబితాను అందజేశారు. హెూంమంత్రి విజ్ఞప్తి పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. కొవ్వూరు రైల్వే స్టేషన్లో రైళ్లు నిలుపుదల పునరుద్ధరణకు తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

తాడిపూడి, బయ్యారం రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్ళపూడి మండలం తాడిపూడి, బయ్యారం గ్రామాల రైతు ఎదుర్కొన్న ప్రతి నష్టాన్ని గుర్తించి, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్, వైకాపా నాయకులు నామా గోపాలం పేర్కొన్నారు. ఇటీవల మిచాంగ్ తుఫాన్ వల్ల రైతులు అనేక ఇక్కట్లకు గురయ్యారని, పొగాకు, వరి పంటలు సర్వనాశనం అయ్యాయని అన్నారు. హెూమ్ మంత్రి వనిత ఆదేశాల మేరకు పలు శాఖ అధికారులు తాడిపూడి గ్రామానికి విచ్చేయగా గ్రామంలో పర్యటించిన అనంతరం తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు అధ్యక్షతన రైతులతో సమావేశమయ్యారు. రోడ్ పై ఆరబెట్టిన ధాన్యం కొవ్వాడ వరద నీటి లో మునిగిపోయిందని, పొగాకు పంట మొత్తం నీటిలో మునిగిందని రైతులు వెల్లడించారు. వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ చంద్ర శేఖర్ ప్రతి రైతు నుండి వివరాలు సేకరించాలని సూచించారు. రైతుల నుండి సమాచారాన్ని సేకరించారు. ఇరిగేషన్ డిఇ ఇన్‌చార్జి భాస్కర్ రావు, కొవ్వాడ డ్రైన్ కు సంబంధించి వివరాలను అందచేస్తా మన్నారు. మంత్రి ప్రతినిధులు ఉమామహేశ్వరవు, హరీష్, తాళ్ళపూడి తహసీల్దార్ వివరాలు అందించా లన్నారు. సొసైటీ అధ్యక్షులు గిరి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో మెగాలోక్ అదాలత్

విశాలాంధ్ర-కొవ్వూరు: హైకోర్టు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కొవ్వూరు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ అడిషనల్ జిల్లా జడ్జి డాక్టర్ ఎన్ .శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులను రాజీ చేసుకోవడం ద్వారా డబ్బులు, సమయం ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు సిట్టింగు బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బెంచీలకు మ్యాజి ట్రేట్లు జి. ధర్మారావు, జెపిటిఎస్ దేవి, జి. సాయి కృష్ణ తదితరులు పాల్గొనగా 1105 కేసులు పరిష్కారమైనట్టు తెలిపారు.

ప్రతి రైతుకు పంట నష్టం అందించేందుకు ప్రభుత్వ చర్యలు

విశాలాంధ్ర - పెద్దాపురం : విపత్తుల కారణంగా రైతులు పంట దిగుబడిపై అధైర్య పడాల్సిన పని లేదని, ప్రతీ రైతుకు పంట నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కాకినాడ జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎన్. మల్లికార్జునరావు అన్నారు. శనివారం ఉద్యానశాఖాధి కారి సుజాత, దుంప పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త జానకీలతో కలిసి ఆయన పెద్దాపురం అర్బన్, మండలంలోని జె తిమ్మాపురం గ్రామాల్లో దుంప, అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం, తుపాన్ కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రైతులు అధైర్యపడాల్సిన పని లేదన్నారు. రైతులు తమ సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పలు దుంప, అరటి తోటలను మల్లికార్జునరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎలు సత్యనారాయణ, జ్యోతి, విష్ణు. విఏఏలు జెస్సికా, అమృత రైతులు పాల్గొన్నారు.

DLR COLLEGE PG COURSES

(Affiliated to Adikavi Nannaya University)

Gollala Mamidada, E.G.Dt.,(AP), Phone:0884-2319568

Website: www.dlrcollege.org

MBA & MCA UNFILLED/CATEGORY-B SEATS ADMISSIONS 2023-24

Few Unfilled/Management (Category-B) quota seats are available in both MBA and MCA Courses. Eligible candidates may attend the institutional Spot Admissions in the college on or before 12-12-2023 with all original certificates & necessary fee.

Contact: 9573545333, 8790801999, 8247323234

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జటిలమైన భూ సమస్యకు జగనన్న పరిష్కారం

శాశ్వత భూహక్కు పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - నిడదవోలు : ఎన్నో ఏళ్లుగా ఫలసాయం అనుభవిస్తున్న ప్పటికి పట్టాలేక భూహక్కులేని వారి జటిలమైన సమస్యకు జగనన్న పరిష్కారం చూపారని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస నాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అసైన్మెంట్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ అసైన్డ్ ,ఇనమ్ పేరిట ఉన్న భూములను ప్రభుత్వ రికార్డుల నుండి తొలగించి వాటిని అనుభవిస్తున్న నిరుపేదలకే శాశ్వత భూహక్కు కల్పించడం జగనన్న తీసుకున్న సాహసోపేతమైన కార్యక్రమమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను రెవిన్యూ రికార్డులలో మార్పు చేసి తద్వారా నిరుపేద రైతులకు మేలు జరుగు విధంగా మండలంలోని 49 మందికి పూర్తి హక్కు కల్పిస్తూ ప్రభుత్వం జారీచేసిన పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.గంగ రాజు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, ఎంపీపీ తిరుమళ్ళ భాగ్యలక్ష్మి దుర్గారావు, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు అయినీడి పల్లారావు,జేసియస్ కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్‌లు పులిమంతుల రామారావు, నాగిరెడ్డి నాగ దేవి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు సహాయం అందేలా చర్యలు

రాష్ట్ర పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీదర్ బాబు

విశాలాంధ్ర - సీతానగరం: పొగాకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మండలంలో రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలో వారధి గట్టు వద్ద గల నీట మునిగిన పొగాకు తోటలను రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీదర్ బాబు క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీదర్ బాబు విలేకరులతో మాట్లాడుతూ తాను రాష్ట్ర వ్యాప్తంగా నీట మునిగి దెబ్బ తిన్న పొగాకు పంటలను చూస్తున్నానని అన్నారు. ఆరేళ్ల సర్వీసులో ఇంత దారుణంగా పోయిన పొగాకు పొలాలు ఎప్పుడూ చూడలేదని తెలిపారు. తొర్రిగడ్డ పొగాకు బోర్డు పరిధిలో సుమారు 1050 ఎకరాలు పొగాకు తోటలు ఉన్నాయని అన్నారు. రాబోయే నాలుగు రోజుల్లో సమగ్ర సర్వే చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. నష్ట పోయిన రైతులకు బ్యాంకర్లతో మాట్లాడి రుణాలను రీ షెడ్యూల్, కొత్త రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి వీలైనంత రుణ సహా యం అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ తుపాన్ వల్ల నష్ట పోయిన వరి పంట రంగు మారిన, మొలక ఎత్తిన, తడిచిన చివర ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు ఆర్ ఎం ఆదిశేషయ్య, ఆక్షన్ సూపరింటెండెంట్ జి ఎల్ కె ప్రసాద్, కన్వీనర్ గంటా శ్రీనివాస్, కో కన్వీనర్ కరుటూరీ హరిబాబు, జి. త్రిమూర్తులు, కాట్రగడ్డ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ ఏఓ సూర్య రమేష్, పీచుకుల రవికుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వర్జీనియా పొగాకు రైతులను ఆదుకోవాలి

ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతుల ఆవేదన

విశాలాంధ్ర-గోపాలపురం : మిచాంగు తుపాను వల్ల నష్టపోయిన వర్జీనియా పొగాకు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని పొగాకు రైతులు టొబాకో బోర్డు డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబుని వేడుకున్నారు. శనివారం స్థానిక బీమోలు రోడ్డులో తుపాను కారణంగా పాడైన వర్జినియా పొగాకు తోటలను శ్రీధర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు శ్రీధర్ బాబుతో మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో ఐదు ఫ్లోర్ల పరిధిలో పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని వివరించారు. ఇప్పటివరకు పంట సాగుకు సుమారు లక్ష నుండి రెండు లక్షల వరకు ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టం జరిగిన ప్రాంతాలలో రెండవసారి పొగాకు నాట్లు వేసుకుని, ఎరువులు వేయటానికి గాను అదనపు పెట్టుబడిగా బ్యాంకు నుండి మరొక లక్ష రూపాయలు రుణంగా అందించేందుకు బ్యాంకులకు సిఫార్సు చేయాలని కోరారు. శ్రీధర్ బాబు స్పందిస్తూ తుఫాను కారణంగా దెబ్బ తిన్న పొగాకు పంట పొలాలను పరిశీలించామని, నష్టపోయిన పంటలను పూర్తి స్థాయిలో అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించి సహాయ చర్యలు చేపడతామని ఆయన పాత్రికేయులకు వివరించారు. ఈయన వెంట ఆక్షన్ సూపర్నెంట్ రామాంజనేయులు, ఆర్ఎం ఆదిశేషయ్య ఐదు ఫ్లోర్ల రైతు నాయకులు గోపాలపురం ఏఎస్ అమల్ డి శ్యామ్, ఎస్ జి ఓ హేమాస్మిత, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, గద్దె శేషగిరిరావు, పిన్నమనేని మధు మోహన్, పరిమి జగదీష్, పరిమి రాంబాబు, పలు రైతులు పాల్గొన్నారు.

సోనియా జన్మదినోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు దేవరపల్లి మండలం దుద్దుకూరులో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలగా రామ కృష్ణ ఇంటి వద్దసోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ను కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీహరిబాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చాపల వెంకటేశ్వరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తికొండ సూరిబాబు, గొల్లపూడి శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర - నిడదవోలు : మీచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. తుపాను కారణంగా ఇల్లు కోల్పోయిన వారికి నష్ట పరిహార చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించనున్నట్టు తెలిపారు. వారితో పాటు నివాస గృహాలు తుఫాన్ కారణంగా నష్టపోయిన వారిని గుర్తించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.గంగరాజు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జడ్పిటిసి కొయ్యే సూరిబాబు,ఎంపీపీ తిరుమళ్ళ భాగ్యలక్ష్మి దుర్గారావు, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు అయినీడి పల్లారావు,జేసియస్ కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్‌లు పులిమంతుల రామారావు, నాగిరెడ్డి నాగ దేవిసత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

రూ.4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-కాళ్ళ : మండలం లోని బొండాడ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే చెరువు గట్టు మార్గంను రూ. 4 లక్షల వ్యయంతో 58 మీటర్ల పొడవు న సిసి రోడ్ నిర్మిస్తునట్లు పంచాయతీ సర్పంచ్ మన్నే నాగరాజు తెలియ జేశారు. ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పేట వేస్తుందని, దానిలో భాగం గానే పనులు చేపట్టి పూర్తి చేయనున్నట్లు ఆయన తెలియజేసారు. ఆయన తో పాటు ఏఈ పి. రమేష్ బాబు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం

విశాలాంధ్ర -పెదపాడు: తుపాను కారణంగా నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. సత్యవోలు గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఇటీవలి తుపాను కారణంగా కురిసిన వర్షాలకు నీట మునిగి పంట పాడైన రైతులకు మరల అపరాల పంట వేసుకొనుటకు సబ్సిడీలో పెసర విత్తనాలు ఎకరానికి 8 కేజీల చొప్పున అందించారు. పెదపాడు మండలానికి 275 క్వింటాళ్ళ అపరాల విత్తనాలు సబ్సిడీ లో అందించనున్నారని తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. అపరాలు పంట వేసుకొనుటకు పెసలు, మినుములు విత్తనాలు ముందుగా అందజేయనున్నట్టు తెలిపారు. వరి పంట పొలాలను కూడా అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని నమోదు చేస్తారని, త్వరలోనే ప్రభుత్వం నుండి రైతులకు నష్ట పరిహారం అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవోలు సర్పంచ్ రంభా ఉమా మహేశ్వరి, ఉపసర్పంచ్ పెంకి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖాధికారి ప్రదీప్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయం

విశాలాంధ్ర - కైకలూరు : ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమని ఈ నిర్ణయం కిసాన్ మోర్చా మహా ధర్నా ఫలితమే ఇన్‌పుట్ సబ్సిడీతో రైతుకు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించటం అభినందనీయమని బీజేపీ కిసాన్ మూర్చ ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 8వ తారీకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ముందు రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి వారి పిలుపు మేరకు ఏలూరు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో మహాధర్నా చేశారని, అందులో భాగంగా భారతీయ జనతా కిసాన్ మోర్చ చేసిన డిమాండ్ లో ఇన్పుట్ సబ్సిడీతో కూడినటువంటి నష్టపరిహారం రైతుకు చెల్లించాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ఈ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా వాలంటీర్లు సచివాలయ సిబ్బంది చూడాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ శిక్షణ సంస్థ డైరెక్టర్ జె మురళి సూచించారు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉన్న వాలంటీర్లు సచివాలయం సిబ్బందికి గత 6 రోజులుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వే లక్ష్యంగా పని చేసి పథకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ పథకాలు సమర్థవంతంగా అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే కృష్ణ ప్రసాద్ శిక్షణ సిబ్బంది గణేష్ పాల్కివాల, జి. శ్రీనివాస్, డి. వెంకటేష్, కృష్ణ, బి. ముత్యాలరావు, రమణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

విశాలాంధ్ర-ఆచంట: తుపాను ప్రభావంతో వంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని రైతు సోదరులతో సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ పంట చేతికొచ్చే సమయంలో తుపాన్ వల్ల పంట నష్టం వాటిల్లడం దురదృష్టమన్నారు. రైతులను అన్ని విధాలుగా తమ ప్రభుత్వం ఆధుకుంటుందని ఎమ్మెల్యే స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పితానికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వీరవాసరం: వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతుందని జిల్లా బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కౌరు భాస్కరరావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ జన్మదినం సందర్భంగా జిల్లా తెలుగు యువత కార్యదర్శి వీరవల్లి సురేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కౌరు శివకృష్ణతో కలిసి ఆయన స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంకో నాలుగు నెలల్లో వారికి మంచి రోజులు వస్తాయన్నారు.

నరసాపురంలో: మాజీ మంత్రి పితాని సత్య నారాయణ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు టిడిపి నాయకులు పితానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు, సంకు భాస్కర్ నాయుడు, మల్లాడి మూర్తి, భుజంగారావు, రామకృష్ణ లతో బాటు తెదేపా నాయకులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలులో ఆంక్షలు విధిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర- పెనుగొండ: ధాన్యం కొనుగోలు రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసి ల్దార్ ఎన్. గురుమూర్తి రెడ్డి హెచ్చరిం చారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్టుగా తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం దిగుమతులు చేసుకోవడం లేదని, ఒక పాయింట్ కు కేజీ చొప్పున ధాన్యం తిరిగి తీసుకుంటున్నట్లు రైతు సంఘం నాయకులు తొంటా సత్యనారాయణ ఆరోపించారు. మిచౌంగ్ తుఫాను కారణంగా పడిపోయిన వరి చేలు పరిశీలిస్తున్న అధికారులు కౌలు రైతు పేరుతో నష్టాన్ని నమోదు చేయడం లేదన్నారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కొట్టు

విశాలాంధ్ర -పెంటపాడు : మిచౌంగ్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కార ణంగా ముంపునకు గురైన ప్రాంతాలలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారా యణ పర్యటించారు. పెంటపాడు మండలంలోని దర్శిపర్రు, రాచర్ల, రావిపాడు, మీనవల్లూరు తదితర గ్రామాలలో పర్యటించి భారీ వర్షాల కారణంగా తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు. మంత్రి వెంట రెవెన్యూ, అగ్రికల్చర్, ఇరిగేషన్,అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ ఇప్పటికే చాలా వరకు ధాన్యాన్ని మిల్లులకు తల తరలించడం జరిగిందని, కొన్ని ప్రాంతాలలో వరి పంట కోతలు కోసి రాశులుగా పోసి ఆరబెట్టిన తడిచిన ధాన్యాన్ని, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని తేమ శాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతుల ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఆయన వెంట తాడేపల్లిగూడెం ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, ఆర్డీవో కే. చెన్నయ్య, అగ్రికల్చర్ ఏడి పి.మురళీకృష్ణ,పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఎంపీపీ దాసరి హైమావతి, తహసిల్దార్ జి.శేషగిరి, దర్శిపరు సొసైటీ చైర్మన్ గుండు మోగులు సాంబయ్య, పెంటపాడు మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కట్టుపోయిన కృష్ణ ప్రసాద్, వైసీపీ నాయకులు వాకాటి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ప్రిన్సిపాల్ మృతికి పూర్వ విద్యార్థుల నివాళులు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ దిద్దే ఎబినైజర్ మృతి పట్ల పూర్వ విద్యార్థులు నివాళు లర్పించారు. కొయ్యలగూడెంలోని ఆయన నివాసానికి పలువురు పూర్వ విద్యార్థులు చేరుకొని ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నలభై సంవత్సరాలపాటు ఉమ్మడి పశ్చిమ, ఉమ్మడి తూర్పు, గోదావరి జిల్లాలలో వేలాదిమంది విద్యార్థుల ఉన్నత భవితకు ఏబినైజర్ కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. కొయ్యలగూడెం మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలో ట్రెజరర్‌గా ఆయన సేవలు అందిస్తున్నారని, ముఖ్యంగా ఫీజులు కట్టలేని విద్యార్థులకు సైతం ఆయన ఫీజులు కట్టిన సందర్భాల గురించి ప్రస్తావించారు. ఆయన స్మృత్యర్థం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్.బి.కెల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

విశాలాంధ్ర-పెదపాడు: తుఫాను నష్టాలకు రైతులు అధైర్యపడవద్దని అందరి వద్ద ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని ఏలూరు ఆర్డిఓ ఎన్ ఎస్ కె ఖాజావలి తెలిపారు. శనివారం పుట్లూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఆర్డీవో ఖాజావలి, తహసిల్దారు పరిశీలించారు. ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు పంపించమని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వట్లూరు గ్రామ రెవెన్యూ అధికారులు రాంబాబు, రవి కుమార్, బి కోటేశ్వర రావు, అగ్రికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

ఐక్య క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ఆచంట: ఎఇ యేల్ సిఆర్స్ (లూథరన్ సంఘాలు) అసోసియేషన్ ఆధ్వర్యంలో గతరాత్రి కొడమంచిలిలో స్థానిక లే ఔట్ ప్రాంతంలో ఐక్యక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రసంగీకులు డా. పాల్సన్ మాట్లాడుతూ క్రీస్తు పరాయి దేశ దేవుడు కాదు,మన ఆసియా ఖండంలో పుట్టిన దేవుడేనని,ఆయన బోధలు విని అలా ఆచరిస్తే జన్మ చరితార్థం అవుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ నాయకులు ,ఐదు పారిష్ ల గురువులు,దైవసేవకులు (సిఆర్‌లు), 20 సంఘాల పెద్దలు, విశ్వా సులు, గ్రామాల ప్రజలు, పాల్గొని క్రీస్తును ఆరాధించారు.

పొడగట్లపల్లిలో ఉప్పొంగిన ఆనందం

ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి రాకతో ఆనందోత్సాహంలో అభిమానులు, ప్రజలు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామం శ్రీ ఉప్పలపాటి జానకమ్మ నిత్య అన్నదానం సత్రం నందు ఏర్పాటు చేసిన వన సమారాధన కార్యక్రమానికి హాజరయిన ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి. అనంతరం టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించి, చిన్నారులకు స్కాలర్ షిప్స్ అందచేసి, వృద్దులకు దుప్పట్లు ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా అందచేశారు. పొడగట్లపల్లి గ్రామంలో హెల్త్ క్లినిక్ సెంటర్ మరియు అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అభివృద్ధి పథంలో కొత్తపేట నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలన్న కృతనిశ్చయంతో పనిచేస్తున్నానని, అందులో భాగంగా పొడగట్లపల్లి గ్రామంలో నూతనంగా సిసి రోడ్లను కూడా వేయించాం అని తెలియచేసి, నూతనంగా వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం పట్టణంలో 11వ వార్డు మాజీ కౌన్సిలర్ గొడత చంద్ర మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు 400 మంది వృద్దులకు దుప్పట్ల ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రమ్మ మూడవ అల్లుడు రాచర్ల రమేష్ మాట్లాడుతూ చంద్రమ్మ ఆశయాలకు అనుగుణంగా ప్రజల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఎం చర్చి ఫాదర్, సత్తిబాబు, బోరా నాగమణి, రాచర్ల సరస్వతి దేవి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్ర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - బిక్కవోలు :పందలపాక గ్రామంలో కొలువైయున్న శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబల కళ్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అర్చకులు గరిమెళ్ళ ప్రకాష్ రావు నిర్వహించి. స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయం వద్ద శనివారం భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అప్పల బత్తుల ఈశ్వర్. కార్యదర్శి కడియం వెంకటరమణ. ట్రెజరర్ సుగంధం సూరిబాబు. అప్పల బత్తుల వీరాచార్యులు, శివకోటి శ్రీనివాస్, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజల ఐక్యత చాటి చెప్పేందుకే వన సమారాధన

విశాలాంధ్ర - అమలాపురం : శెట్టిబలిజల ఐక్యత చాటి చెప్పేందుకే వన సమారాధన అని శెట్టిబలిజ వన సమారాధన ఆహ్వాన కమిటీ చైర్మన్, ఎస్ఏఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఇది రాజకీయ సమీకరణ కాదని, సంవత్సరంలో ఒకసారి అయినా శెట్టిబలిజల ఆత్మీయ కలయిక ద్వారా తమ హక్కులను సాధించుకోవచ్చు అని అన్నారు. ఈ వన సమారాధనకు వైజాగ్, విజయవాడ, తెలంగాణ రాజమండ్రి, కాకినాడ జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల నుండి శెట్టిబలిజ సంఘీయులు పాల్గొంటారని అన్నారు. జిల్లాలోని శెట్టిబలిజ సోదర సోదరీమణులు పాల్గొని విజయ వంతం చేయాలని సుభాష్ కోరారు. డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం పట్టణంలోని కొంకాపల్లి సత్తెమ్మ గుడి వద్ద ఉభయ తెలుగు రాష్ట్రాల కార్తీక మాస శెట్టిబలిజ వనసమారాధన సందర్భంగా అమ్మవారి ఆలయ ఆవరణలో వాసంశెట్టి సత్యం అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసిపీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్, తెలంగాణ రాష్ట్ర శెట్టిబలిజ సంఘ నాయకులు గుత్తుల మీరా కుమార్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పితాని బాలకృష్ణ, వాసంశెట్టి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - మండపేట : మండపేటలో పెద్ద ఎత్తున నిర్వహించే వైయస్సార్సీపి కుటుంబ సభ్యుల కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ప్రజలంతా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనమండలి సభ్యుడు తోట త్రిమూర్తులు విజ్ఞప్తి చేశారు. వైయస్సార్సీపి నేత రెడ్డి రాజబాబు, పార్టీ నాయకులు కొమ్ము రాంబాబు, పతివాడ రమణ, పోతంశెట్టి వరప్రసాద్, షేక్ అలీఖాన్ బాబా, ముమ్మిడివరపు బాపిరాజు, పెంకే గంగాధర్, పిల్లి శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆయన శనివారం ఆయన వన సమారాధన ప్రాంగణమైన కొమ్ము రాంబాబు, సంకా సుధాకర్ లే అవుట్‌ను సందర్శించారు. భోజనశాలకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ఆదివారం గొల్లపుంతలో జరగబోయే వైసీపీ కుటుంబ సభ్యుల కార్తీక వనసమారాధనకు నియోజకవర్గంలోని మూడు మండలాల ప్రజలంతా తరలి వచ్చి భోజనాలు స్వీకరించాలని కోరారు. జబర్దస్త్, ఆర్కెస్ట్రా, లక్కీ డిప్ వంటి వినోద కార్యక్రమాలను తిలకిస్తూ రోజంతా ఆనందంగా గడపాలని అభిలషించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మొండి మురళి, సిరంగు శ్రీనివాస్, పిల్లి శివ, గవర సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కొవ్వూరు: కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి నష్టపోయిన పెరుగు వెంకన్న, దుర్గ కుటుంబానికీ 20,000 ఆర్థిక సహాయాన్ని కొవ్వూరు తెలుగుదేశం ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరావు, గొరిజాలా సురేష్ ,యనమదల సుబ్రహ్మణ్యం, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న సన్నిధిలో సీఎస్ జవహర్ రెడ్డి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ అశేష జనావాహిని చే పూజలందుకుంటున్నవాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్ రెడ్డి కలిసి ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ చైర్మన్ ముదునూరి రమేష్ రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితులు వేద ఆశీర్వచనము అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ, చైర్మన్, కమిటీ సభ్యులు స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు. శనివారం భక్తులతో ఆలయ ప్రాంగణమంతా దద్దరిల్లింది. రాష్ట్ర నలుమూలల నుంచి ఆ ఏడు వారాల వెంకన్నను దర్శించుకోవడం కోసం రాత్రి వేళలో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు నడిచి ఆలయానికి చేరుకున్నారు. శనివారం ప్రత్యేక దర్శనం ద్వారా ఆదాయం రు.22, 53,862 , అన్నప్రసాద విరాళం ఆదాయం రు.2,06,345 , సేవలు వల్ల ఆదాయం రు.29,300 , లడ్డూ విక్రయిం రు.5,85,645 , విరాళములు ద్వారా ఆదాయం రు.3,95 , ఆన్లైన్ ద్వారా ఆదాయం రు.1,09,646 , వెరసి రు.31,88,753 లు ఆదాయం వచ్చిందని ఆలయ చైర్మన్ ముదునూరి రమేష్ రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ రుద రాజు రమేష్ రాజు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు కార్యనిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు, పోలీస్ సిబ్బంది, ఎస్సై బివై కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

భారత వికాసమే ముఖ్య ఉద్దేశం



విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని చింతలూరు, మూలస్థాన అగ్ర హారం గ్రామాల్లో సర్పంచులు మార్గాన్ని కరుణ ఏసు, లంక వరప్రసాదరావు అధ్యక్షతన కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం వికసిత్ భారత సంకల్పయాత్ర సభా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఇన్చార్జ్ పొట్లూరు రామ్మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, రాష్ట్ర పదాధికారి తమలంపూడి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ముందుగా భారతదేశంలో పూర్తిస్థాయిలో స్వయం సమృద్ధి సాధించి అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇళ్ల సత్యనారాయణ, అల్లు భాస్కరరావు, బలుసు శ్రీను, తోరాటీ ఆంజనేయులు, మద్దిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం అంచనాలు సేకరించండి

విశాలాంధ్ర - కరప : తుపాను కారణంగా కరప మండలంలో పంటనష్టం జరిగిన అంచనాలను సిద్ధం చేయాలని డిప్యూటీ కలెక్టర్ రమణి పేర్కొన్నారు. శనివారం కరప మండలంలో తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాలు పర్యటించి, నీట మునిగిన వరి పొలాలను, మొలకెత్తిన ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ మండలంలో నష్టం జరిగిన ఏ ఒక్క రైతును విడిచిపెట్టకుండా ప్రభుత్వ సహాయం అందించేందుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మచర్రావు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల నెట్వర్క్ కోసం లీడ్ ఏఐ-ఆధారిత అసెస్‌మెంట్

విశాలాంధ్ర-భీమవరం: భారతదేశపు అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, ఈరోజు తన 9,000 కి పైగా పాఠశాలల నెట్‌వర్క్ కోసం ఏఐ-ఆధారిత అసెస్‌మెంట్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. లీడ్ యొక్క ఏఐ-ఆధారిత మూల్యాంకన కార్యక్రమం భారతదేశంలోని పాఠశాలలతో 11 సంవత్సరాలకు పైగా పని చేయడం ద్వారా పొందిన అకడమిక్ పరిజ్ఞానంపై రూపొందించబడింది, ప్రతి ఉపాధ్యాయుడు తన నిర్దిష్ట తరగతి గది అవసరాలకు సరిపోయే మూల్యాంకనాలను అనుకూలీకరించడానికి మరియు నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. ఆఫ్‌లైన్ ఆధారిత మరియు స్వయంచాలకంగా సమకాలీకరించబడిన, లీడ్ యొక్క ఏఐ -ఆధారిత అసెస్‌మెంట్‌లు ప్రశ్నల రకం, కూర్పు మరియు క్లిష్టత స్థాయి మొదలైన అనుకూలీకరించదగిన ఇన్‌పుట్‌ల ద్వారా అందించబడతాయి, ఉపాధ్యాయులు అవసరమైన విధంగా సమీక్షించడానికి మరియు సవరించడానికి ఈ ఎంపికలు ఉంటాయి. రాబోయే ఐదేళ్లలో 26 మిలియన్ల పాఠశాల విద్యార్థులకు ప్రోపల్సివ్ లెర్నింగ్‌ను తీసుకురావడానికి అంతర్జాతీయంగా బెంచ్‌మార్క్ చేయబడిన బోధనా పద్ధతులతో సరికొత్త సాంకేతికతను మిళితం చేయాలనే లీడ్ యొక్క దృష్టితో ఈ కార్యక్రమం సర్దుబాటు చేయబడింది.

బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా బృందం పర్యటన

విశాలాంధ్ర-తాళ్లపూడి : తాళ్లపూడి మండలంలో కొవ్వాడ కాలువ పరిశీలన..మిచౌంగ్ తుఫాను బాధిత రైతులను కలవడం, పంట నష్టాలను పరిశీలించినట్టు రాష్ట్ర భాజపా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నాగేంద్ర తెలిపారు. అనంతరం రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మరియు కొవ్వాడ కాలువలోని పూడికలు గుర్రపుడెక్క తొలగించి కాలువను ఆధునీకరించాలని.. రాగోలపల్లి, అన్నదేవరపేట- చిట్యాల, తిరుగుడుమెట్ట గ్రామాల సమీపంలో అవసరమైనచోట్ల పంట పొలాలు మునగకుండా.. రైతులకు ప్రజలకు ఉపయోగపడేలా కొవ్వాడ కాలువ పై వంతెనలు నిర్మించాలని బిజెపి కిసాన్ మోర్చా నుండి రాష్ట్ర ప్రభుత్వంని డిమాండ్ చేస్తూ.. అన్నదేవరపేట వద్ద రైతులతో కలిసి బైపాస్ రోడ్డు పై నిరసన తెలియజేసి కొవ్వాడ కాలువ సమస్య పరిష్కారం మరియు తుఫాను బాధిత రైతులకు న్యాయం జరిగే వరకూ మా పోరాటం కొనసాగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నిడమర్తి సత్యకుమార్, ప్రధాన కార్యదర్శులు కరుటూరి జగదీశ్వర్, బొరుసు సుబ్రహ్మణ్యం, నాయకులు బూసి బెనర్జీ, తిరుమలశెట్టి కృష్ణ, కొండేపాటి సత్యనారాయణ, కిలాని రమణ, ఇందుగుల రామకృష్ణ, గెల్లా శ్రీను, బొడ్డు వీర రాఘవులు, మార్కండేయ చౌదరి, మద్దిపాటి సురేష్, రైతులు పాల్గొన్నారు.

జనసేన ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర - గోపాలపురం : ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు మేము న్నాము అంటూ జనసేన నాయకులు ముందుకు వచ్చారు. మండలంలోని చిట్యాల గ్రామంలో అనారోగ్య కారణాల చేత చనిపోయిన గుమ్మడి రాజు కుటుంబాన్ని జనసేన గోపాలపురం నియోజక వర్గ ఇంఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు పరామర్శించి, జనసేన పార్టీ తరపున ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. జనసేన పార్టీ తరపున చనిపోయిన వ్యక్తి పిల్లల పైచదువులకి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యమంలో జనసేన పార్టీ నాయకులు పోసిన గణపతి, సూర్యభగవాన్, వడ్డీ రాంలీలా దర్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గోపాలపురం : 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలు విజయవంతం చేయాలని సభల కమిటీ నిర్వాహక సభ్యులు రాపాక ఫణి కిషోర్ కోరారు. శనివారం స్థానిక శార్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పాత్రికేయులతో ఫణి కిషోర్ మాట్లాడుతూ ఆంధ్ర సరస్వతి పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు 2024 జనవరి 5, 6, 7 తేదీలలో రాజమహేంద్రవరం గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నారని దీనికి అధ్యక్షులుగా డాక్టర్ గజల్ శ్రీనివాస్, కే వి వి ఎస్ ఎన్ రాజు (చైతన్య రాజు) అధ్యక్షతన నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ గూడూరు శ్రీనివాసరావు, చిట్యాల కాన్వెంట్ ప్రిన్సిపాల్ నరేంద్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులిమేరులో రైతుకూలీల ధర్నా

విశాలాంధ్ర - పెద్దాపురం : జగ్గంపేట మండలం గుర్రంపాలెంలో సీలింగ్ భూములను పెత్తందారులకు కట్టబెట్టే ప్రయత్నం మానుకోవాలని కోరుతూ ఏపీ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పులిమేరు గ్రామంలో రైతుకూలీలు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 20 ఏళ్లుగా తమ సాగులో ఉన్న భూముల్లో హెచ్చరిక బోర్డులు తొలగించి, సాగులో ఉన్న తమకే పట్టాలివ్వాలన్నారు. పెత్తం దారులకు మద్దతు నిలుస్తున్న రెవెన్యూ అధికారుపై చర్యలు తీసుకుని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి సురేష్, వల్లూరి రాజుబాబు. డి సురేష్. ఛార్లెస్, మునిలిబాబు, నాగేశ్వరరావు, నాగభూషణం, అన్నవరం, శివాజీ, సత్తిబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రాల్లో సదుపాయాల మెరుగుకు కృషి

విశాలాంధ్ర - సామర్లకోట : రాష్ట్రంలో గల పర్యాటక కేంద్రాల్లో ప్రజలు ఆనందంగా గడిపేందుకు వీలుగా సదుపాయాలు మెరుగు పరచనున్నట్లు రాష్ట్ర పర్యాటక మంత్రి ఆర్‌కె రోజా చెప్పారు. పంచారామాలు సందర్శనలో బాగంగా శనివారం పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయానికి మంత్రి రోజా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ అధికారి అల్లు వెంకట దుర్గా భవానిమంత్రి రోజాకు పుష్ప గుచ్ఛాన్ని అందించి పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంఛార్జి దవులూరి దొరబాబుతో కలిసి ఆలయంలో భీమేశ్వర స్వామికి, బాలా త్రిపుసుందరీ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు, సీనియర్ వైసీపీ నాయకులు దవులూరి సుబ్బారావు, సామర్లకోట, పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్లు ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఆలయ ఇంచార్జి అధికారి వెంకట సూర్య నారాయణ, కౌన్సిలర్‌లు పాగా సురేష్ కుమార్, సేపేనీ సురేష్, ఆలయ పండితులు, సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తక్షణమే పంట నష్టాన్ని ప్రకటించాలి

విశాలాంధ్ర - గోకవరం : మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో ప్రజలకు తెలియజేయాలని గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా భరత్ కుమార్ ప్రెస్ నోట్ విడుదల చేశారు. మిచౌంగ్ తుఫాను వల్ల రైతుల జీవితాలు పెను సంక్షోభంలో ఉంటే అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని భరత్ బాబు అన్నారు. గ్రామాల వారీగా మండలాల వారీగా పంట ఎంతవరకు నష్టపోయిందో ఇప్పటివరకు అధికారులు లెక్కల తేల్చలేదని, తుఫాను వల్ల రైతు నిండా మునిగి ఉంటే అధికారులు మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని భరత్ బాబు తెలి పారు. వడ్డీలకు అప్పులు తెచ్చిన రైతు ఆరుగాలం కష్టించి పండించిన పంట నీటి పాలైయిందని కన్నీరు మున్నీరవు తుంటే ప్రభుత్వం మాత్రం మీనమేషాలు లెక్కిస్తుందని భరత్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరాకు 30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని భరత్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, తడిసిన, మొలకెత్తిన గింజలను బేషరతుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని భరత్ బాబు అన్నారు.